COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : ఫిబ్రవరి 14, 2016
విజయవాడ

## సి.పి.ఐ (యం). కేంద్ర కార్యాలయంపై దాడికి ఖండన

న్యూఢిల్లీలోని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కేంద్రకార్యాలయంపై మతోన్మాదుల దాడిని సి.పి.ఐ (యం) ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ దాడికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరపాలని పార్టీ శాఖలకు రాష్ట్ర కమిటీ కోరుతోంది. ప్రజాస్వామిక వాదులందరూ ఈ దాడిని ఖండించాలని సి.పి.ఐ (యం) విజ్ఞప్తి చేస్తున్నది.

ఈ రోజు మధ్యాహ్నం సి.పి.ఐ.(యం) కేంద్ర కార్యాలయం ఎ.కె.జి.భవన్‌పై మతోన్మాద గుంపు దాడి చేసి పార్టీ ఆఫీసు బోర్డులకు నల్లరంగు పులమటం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారు. పార్టీ కార్యకర్తలు దుండగులను అడ్డుకొని వారిలో ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇది పిరికిపంద చర్యగా సి.పి.ఐ.(యం) ఖండిస్తున్నది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.

కష్టజీవులకోసం నిరంతరం కృషి చేస్తున్న సి.పి.ఐ(యం)ను రాజకీయంగా దెబ్బతీయాలని మతోన్మాదులు చేస్తున్న ఇలాంటి కుట్రలను ప్రజలను సమీకరించి మరింత శక్తివంతంగా తిప్పికొడతాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి